# FORUM FOR GOOD GOVERNANCE

REGISTRATION NO. 653/2009


హైదరాబాదు

14-6-2024

L. No. FGG/Dy.CM/REP/ 83 /2024

శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు

గౌ// ఉపముఖ్యమంత్రి

తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాదు

అయ్యా !

ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఎటువంటి లాభాపేక్ష లేని ఒక స్వచ్ఛంద సేవా సంస్థ. గత 15 సంవత్సరాలుగా రాష్ట్రంలో సుపరిపాలనకై పనిచేస్తుంది.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై వెలవరించిన శ్వేతపత్రంలోని విషయాలు మాకు చాలా ఆందోళన కలిగించాయి. గత ప్రభుత్వం చేసిన 6.72 లక్ష కోట్ల రూపాయిల అప్పు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోనికి దించింది. ప్రస్తుతము రాష్ట్ర రెవెన్యూ ఆదాయంలో 34% చేసిన అప్పుల వడ్డీ కట్టడానికే సరిపోతుందంటే సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఈ విషయంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి మీరు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం.

బడ్జెట్ సమతుల్యంగా ఉండాలంటే ఒకవైపు ఆదాయవనరులను పెంచుకుంటూ ఇంకోవైపు దుబార ఖర్చు తగ్గించినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడుతుంది. ఈ విషయంలో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఈ క్రింది సూచనలు, సలహాలు చేస్తుంది.

1. పాలనా యంత్రాగంలో దుబారా ఖర్చు తగ్గించుట : ప్రస్తుతము రెవెన్యూ ఖర్చులో సుమారు 40% వరకు పాలనా వ్యవహారాలకే ఖర్చు అవుతుది. ఇందులో దుబారా ఖర్చు అరికట్టి 10% వరకు ఖర్చు తగ్గించుకోవచ్చు.

ఎ) ఈ ఆర్థిక సంవత్సరంలో వాహనాలు కొనుగోలు నిలిపివేత

బి) ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వభవనాలు కట్టడం జరుగకూడదు. కులసంఘాల భవనాల వంటివి కూడ ఆపుదల చేయాలి.

సి) రాజకీయ నాయకులు మరియు అధికారులు విదేశీ ప్రయాణాలపై ఆంక్షలు

కంటిన్యూ......2

డి) ప్రభుత్వం తరపున విందులు, ఫంక్షన్‌లు నిలిపివేయాలి.

2. రైతుభరోసా : రైతుభరోసాలో ఆర్థిక సహాయం 5 ఎకరాలలోపు వారికి మాత్రమే అలాగే ఖాస్తు చేసుకున్న భూములకు మాత్రమే ఇవ్వాలి. పడీతు భూములకు రైతుబంధు నిలిపవేయాలి.

3. దళితబంధు : ఈ కార్యక్రమ ఉద్దేశ్యం బాగున్నను అమలులో లోపం ఉండడంతో సరియైన ఫలితాలు రావడం లేదు. ఈ విషయంపై మా సలహా :

అ) లాభితుల ఎంపిక కలెక్టర్ ద్వార జరగాలి. ఎటువంటి రాజకీయ ఒత్తిడులు ఉండకూడదు.

ఆ) ఎంపిక చేసిన అభ్యర్థులకు తాము ఎంచుకున్న వృత్తిలో తగిన శిక్షణ ఇచ్చి కార్యక్రమాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేయాలి.

4. బోరుబావులకు ఉచిత కరెంటు : ఉచిత కరెంటు రైతుకు రెండు బోర్ల వరకే పరిమితం చేయాలి. పెద్ద రైతులకు (రెండు కంటే అధికంగా ఉన్న వారికి) విద్యుత్ ఛార్జీలు వసూలు చేయాలి.

5. ఈ ఆర్థిక సంవత్సరంలో భారీ నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు ఆపి వచ్చే ఒకటి రెండు సంవత్సరాలలో ఫలితాలు ఇచ్చే చిన్న మరియు మధ్యతరగతి ప్రాజెక్టులు పూర్తిచేయడానికి నిధులు కేటాయించాలి.

6. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ స్కీములు వచ్చే ఆర్థిక సంవత్సరంలో నుంచి మంజూరు చేయాలి.

7. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యుల జీతభత్యాలలో 10% కోత విధించాలి. అలాగే ఉద్యోగస్థులను కూడ కోరాలి.

8. ఇందిరమ్మ ఇళ్ళు : ఈ కార్యక్రమము ఎంతో అవసరమైనది. అయితే ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకోలేము. అందుకొరకై ఒక ఇంటికి అయ్యే ఖర్చులో 50% ప్రభుత్వ గ్రాంటు మిగిలిన 50% బ్యాంకు ద్వార దీర్ఘకాలికలోను మంజూరు చేయాలి.

9. కొత్తగా కార్పోరేషన్లు మరియు వాటికి ఛైర్మన్లు, వారికి కావలసిన సిబ్బంది, వాహనాలు వగైరా వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి తీసుకోవాలి.

భవదీయుడు


యం. పద్మనాభరెడ్డి

యం. పద్మనాభరెడ్డి

అధ్యక్షులు

ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

# రాజకీయ ప్రోద్బలంతోనే నేతలపై కేసులు



- వెంటనే వాటిని వాపస్ తీసుకోండి
- సీఎంకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**దిశ, డైనమిక్/తెలంగాణ బ్యూరో:** రాజకీయ ఒత్తిళ్లతో ప్రజాప్రతినిధులపై నమోదైన కేసులను వాపస్ తీసుకునేలా డీజీపీకి ఆదేశించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి కోరారు. గతంలో అధికార పార్టీ ఆదేశాలతో ప్రత్యర్థులపై చిన్న చిన్న తప్పిదాలపై కూడా కేసులు నమోదు చేశారని, వీటిలో అనేక కేసుల్లో చాలా కాలంగా ఎటువంటి విచారణ జరగడం లేదన్నారు. అందువల్ల ఈ కేసులను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ముఖ్యమంత్రికి బహిరంగ లేఖను రాశారు. రాజకీయ ఒత్తిళ్లతో నమోదైన కేసులను రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొంత మంది నేతలపై నమోదైన కేసుల వివరాలను పద్మనాభరెడ్డి ప్రస్తావించారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిపై కూడా 89 కేసులు నమోదు చేశారని, వీటిలో రెండు, మూడు కేసులు మినహాయిస్తే మిగిలిన కేసులన్నీ అతి చిన్న తప్పిదాలకు రాజకీయ ఒత్తిళ్లతో నమోదు చేసినవేనన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై గతంలో 42 కేసులు నమోదు చేశారని, ఇందులో చాలా వరకు కేసులు చిన్న చిన్న తప్పిదాలపై నమోదు చేసినవే అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కూడా తెలంగాణ ఉద్యమకాలానికి సంబంధించిన కేసులు ఉన్నాయని లేఖలో ప్రస్తావించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపై 52 కేసులు నమోదు చేశారని, గోండుల హక్కుల కోసం పోరాటం చేయడ మే అతడు చేసిన నేరమని కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులన్నీ కూడా ఎటువంటి నేరమైనవి కావని, రాజకీయ నాయకులపై నమోదైన కేసులను పరిశీలించి వాటిని వాపస్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కూడా జిల్లా కలెక్టర్ లేదా డీజీపీ సలహాలు తీసుకుని చాలా కేసులు వాపస్ తీసుకున్నారని, ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నం జరగాలని కోరారు.



వార్త

# రేవంత్‌రెడ్డి, కెసిఆర్, బండి సంజయ్‌పై ఉన్న పెట్టీ కేసులు ఎత్తేయండి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి లేఖ

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** రాజకీయ నాయకులపై ఉన్న పెట్టీ కేసులను ఎత్తివేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పద్మనాభరెడ్డి మంగళవారం సుదీర్ఘ లేఖను రాస్తూ ప్రజాస్వామ్యం మనుగడ చెందాలంటే సచ్ఛీలురు, విద్యావంతులు ఎన్నికై చట్టసభల్లో శాసనసభ్యులుగా పార్లమెంట్ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం కొంత మంది నేర చరిత కలిగినవారు రాజకీయాల్లోకి వచ్చి శాసనసభ్యులుగా పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికవు తున్నారని దీనితో చాలామంది మేధావులు సంఘ సేవకులు రాజకీయాల్లోకి రావడానికి వెనుకాడు తున్నారని ఆయన సిఎంకు రాసిన లేఖలో ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయాలు అంటే నేరాలు, రాజకీయనాయకలు అంటే నేరస్తులు అనే భావన క్రమంగా కలుగుతోన్న దని కానీ కొద్ది మంది నేరచరిత్ర కలిగి వుండవచ్చుకానీ అనేక మంది సచ్ఛీలురు, విద్యావంతులు రాజకీయాల్లో వున్నారని అయితే వారు ప్రజల కోసం చేసిన ఉద్యమాల సందర్భంగా పెటికేసులు పెట్టి వాటిని చాలా రోజులు అలాగే కొనసాగిస్తుండటతో స్వభావరీత్యా ప్రజాసేవ చేసే రాజకీయ నాయకులను, నేరపూరిత ఆశయాలతో రాజకీయాల్లో చొచ్చు కొచ్చిన నాయకులను ఒకే గాటన కట్టాల్సి వస్తున్నదని ఆయన ముఖ్యమంత్రికి లేఖలో వివరించారు. పట్టణ ప్రాంతాల్లో రాజకీయ నాయకులపై కేసులు చూసి ఓటర్లు ఓటు వేయడానికి కూడా సాహసించడం లేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయ నాయకులపై ఉన్న కేసులు పరిశీలిస్తే ఉద్యమాలకు సంబంధించినవి, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించినవి, ప్రభుత్వం ప్రతిపక్షనేతలపై పోలీసులతో పెట్టించిన పెటికేసులు మాత్రమే ఉన్నాయని ఇతర ప్రాంతంలోనిరాజకీయ నాయకులవలే ఏలాంటి దొమ్మిలు హత్యలు అత్యాచారాలు చేసిన చరిత్ర మన రాజకీయ నాయకులకు లేదని అయినా వారిపై పెటికేసులు పెండింగ్‌లో ఉండటతో రాజకీయాలు అంటే నేరపూరితమైనవి అనే అభిప్రాయంతో ప్రజలు ఉండేలా చేస్తున్నదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా మేం ఉదహిరించినకేసులు చూసి ఇలాంటి పెట్టి కేసుల నుంచి రాజకీయనాయకులను పూర్తిగా విముక్తి చేయాలని పద్మనాభరెడ్డి సూచించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై తొమ్మిది కేసులు ఉన్నాయని అన్ని కూడా ఉద్యమానికి సంబంధించినవే అని ఆయన తెలిపారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా పెట్టిన కేసులు, 2009నవంబర్ 29న పెట్టి కేసలుగత 12 సంవత్సరాలుగా విచారణకు నోచుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్‌పై 42కేసులు ఉన్నాయని ఆయన తెలిపారు. యాదగిరిగుట్ట దేవాలయంకు ఏలాంటి అనుమతి లేకుండా వెళ్ళాడని కేసు పెట్టారని, మాస్క్ ధరించలేదని కరీంనగర్ టుటౌన్ స్టేషన్‌లో కేసు పెట్టారని కవితపై విమర్శలు చేశారని ఇలాంటి కేసులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆనాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఒత్తిడిమేరకు చిన్నచిన్న కేసులు 89వరకు పెట్టారని ఇందులో పోలీసుశాఖ అధికారపక్షం వైపు పనిచేస్తున్నారని ఆరోపించి నందుకు 35కేసులు పోలీసుశాఖ పెట్టిందని గుర్తు చేశారు.

మాస్క్ ధరించలేదని ఒక కేసు, అనుమతి లేకుండా ప్రజలతో సమావేశాలు నిర్వహించారని కేసులు మాత్రమే ఉన్నాయని వాటిని తొలగించాలని సూచించారు. ఖానాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జ 2017లో 52కేసులు పెట్టారని గోండుల హక్కుల కోసం పోరాడి నందుకు ఈ కేసులు పెట్టారని పద్మనాభరెడ్డి తెలిపారు. అధికార పార్టీ ఆదేశాలమేరకు చిన్న చిన్న కారణాలతో పెట్టిన కేసులు ఉపసంహరించుకుంటే రాజకీయ నాయకులు ఎలాంటి కేసులు లేకుండా ఉంటారని వారు నేరస్తులు కారనే సంకేతం కూడా ప్రజల్లోకి వెళ్ళుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులపై చులకనభావం లేకుండా రాజకీయాలు ఒక పవిత్ర ఆశయం కోసం చేసే క్రతవు అని ప్రజల్లో నమ్మకం ఏర్పడటానికి ఇలాంటి చిలిపి కేసులు వెంటనే ఎత్తి వేసి రాజకీయాలకు ఒక సమున్నతస్థానం ఆపాదిం చాలని ఆయన కోరారు.

Date: 19/06/2024, Edition: Hyderabad Main(Hyderabad Main.), Page: 6
Source : https://epaper.vaartha.com/